429) పాడి

ప|| గొరవై మొద లుండగ గొనలకు నీరేల | దొరదైవ మితడే తుదగలఫలము ||

చ|| క్రతువులు హరియే కర్మము హరియే | పితరులకు హరియే పెనుదృప్తి |
సతతమంత్రములసారము హరియే | యితనిసేవే పో యిన్నిటిఫలము ||

చ|| అనలము హరియే ఆహుతి హరియే | జననీజనకులసరివి హరే |
పనివడి వేదము బ్రణవము హరియే | యెనసితనిపూజ యిన్నిటిఫలము ||

చ|| యేలికె హరియే యిరవును హరియే | వాలాయము సర్వము హరియే |
కాలము శ్రీవేంకటగిరిహరియే | నేల నీతనిశరణే సఫలంబు ||